


2014 జనవరి 8

## కర్మతీత బ్రహ్మ బాబాతో మోహాజీత ఆత్మ యొక్క ఆత్మిక సంభాషణ

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను మోహా జీత ఆత్మను. మోహం మీద విజయం సాధించడానికి రోజంతా నా యొక్క ఐదు స్వరూపాలను స్మృతిలో ఉంచుకుంటాను. 1. నేను మీ సంతానమును. 2. నేను గాడ్లీ స్టూడెంట్ ను. 3. నేను ఆత్మిక యత్రికుడను 4. నేను ఆత్మిక యోధుడను 5. నేను బాబా సహాయక ఆత్మను.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

నేను విశ్వ కళ్యాణం యొక్క బాధ్యత నిర్వహించే ప్రతిజ్ఞ చేశాను. సత్య యుగం తీసుకురావడానికి, నేను మీ సహాయకుడిగా అవుతాను. ఈ బాధ్యతను మంచి రీతిగా నిర్వహించడానికి , నేను మోహాన్ని జయించాలి మరియు స్మృతి స్వరూపంగా తయారుకావలి.

అత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

అమృత వేళ లేస్తూనే బాబాతో ఆత్మిక సంభాషణ చెయ్యి మరియు నీ ఐదు స్వరూపాలను అనుభవం చేసుకో. ఈశ్వరీయ సంతానమును, గాడ్లీ స్టూడెంట్ ను, ఆత్మిక యత్రికుడను, ఆత్మిక

యోధుడను, బాబా సహాయక ఆత్మను. ఎప్పుడైతే నీవు ఈ ఐదు స్వరూపాలతో బాబా మిళనం జరుపుకుంటావో, అప్పుడు కర్మ బంధనాలు తొలగిపోతాయి. రోజంతా భిన్న-భిన్న కార్య వ్యవహారాలు చేస్తూ ఈ ఐదు స్వరూపాలను స్మృతిలోకి తీసుకురా. ఇలా స్మృతి స్వరూపంగా అయితే నీవు మోహం మీద విజయం పొందుతావు మరియు బ్రహ్మా బాబా సమానంగా కర్మాతీతంగా తయారవుతావు.

## ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

## బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

నీ ఇంద్రజాల నయనాలు ప్రతి ఆత్మ యొక్క విశేషతలను మరియు సుందరతను చూస్తున్నాయి. నీ ఈ ఆత్మిక దృష్టిలో సంఘటన ఏక మతంగా తయారవుతుంది మరియు ప్రతి ఆత్మ యొక్క హృదయంలో 'నా వారు' అనే భావన ఉత్పన్నం అవుతుంది.

## బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపములో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

## నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. ఈ రోజు నేను మానసికంగా కాని, భౌతికంగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించుకుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? ఈ రోజు నేను చేసిన

కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.